మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ | ఎడిటర్ : నంద కిషోర్ | సంపుటి : 08 | సంచిక : 105 | ఆదివారం | 28 - 09 - 2025 | పేజీలు: 8 | వెల: 4

## తీరం దాటిన వాయుగుండం




2 లో..



# రెడ్‌బుక్ కు దీటుగా... డిజిటల్ బుక్

- అధికార బలం ప్రదర్శిస్తున్న టీడీపీ నాయకులకు గుణపాఠం తప్పదు
- వైసీపీ నాయకులు, కార్యకర్తను వేధిస్తే సహించం
- వైసీపీ శ్రేణులు భయపడాల్సిన అవసరం లేదు... అండగా ఉంటాం
- డిజిటల్ బుక్ లో కూటమి దౌర్జన్యాలను నమోదు చేయండి
- నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి భరోసా

మనగళం, కర్నూలు సిటీ : రెడ్ బుక్ పేరిట టీడీపీ నాయకులు అధికార బలం చూపిస్తున్నారని, వీరికి గుణపాఠం తప్పదని వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హెచ్చరించారు. టీడీపీ రెడ్ బుక్ కు దీటుగా.... వైసీపీ డిజిటల్ బుక్ తీసుకొచ్చిందని, పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. వైసీపీ నాయకులు... కార్యకర్తలు భయపడాల్సిన అవసరం లేదని, ఎక్కడ దౌర్జన్యం ... అన్యాయం జరిగినా డిజిటల్ బుక్ యాప్ లో వివరాలు నమోదు చేయాలని, ఇంతకు రెట్టింపుగా సమాధానం ఇస్తామని భరోసా ఇచ్చారు. ఈ మేరకు శనివారం కర్నూలులోని తన కార్యాలయంలో కాటసాని మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా కార్యకర్తల కోసం వైసీపీ ప్రవేశపెట్టిన డిజిటల్ బుక్ యాప్ గురించి వివరించారు. ఈ యాప్ లో వివరాలు ఎలా నమోదు చేయాలనే తీరును విశదీకరించారు. అనంతరం కాటసాని మాట్లాడుతూ




కూటమి ప్రభుత్వంలో వైఎస్ఆర్ సీపీ కార్యకర్తలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే ఆ సంఘటనలను డిజిటల్ బుక్ లో నమోదు చేసుకోవాలన్నారు. కూటం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వైసీపీ నాయకులపై హత్యలు,దాడులతో పాటు అక్రమ కేసులు పెడుతున్నారు. పాణ్యం నియోజవర్గంలో కార్యకర్తలను

2 లో..



## సుప్రీంకోర్టు మెట్లెక్కిన 11 ఏళ్ల బాలుడు

- ఢిల్లీ ప్రభుత్వ స్కూళ్లలో ప్రవేశ పరీక్షలపై వివాదం
- సుప్రీంకోర్టును ఆశ్రయించిన 11 ఏళ్ల విద్యార్థి

మన గళం, న్యూఢిల్లీ : ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాల కోసం నిర్వహించే పరీక్షల విధానాన్ని సవాలు చేస్తూ, ఓ 11 ఏళ్ల బాలుడు ఏకంగా సుప్రీంకోర్టు తలుపు తట్టాడు. ఢిల్లీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని సీఎం శ్రీ పాఠశాలల్లో ప్రవేశాలకు ఎంట్రన్స్ టెస్ట్‌లు నిర్వహించడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ జన్మేశ్ సాగర్ అనే విద్యార్థి సర్వోన్నత న్యాయస్థానంలో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. వివరాల్లోకి వెళితే, ఢిల్లీ ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం శ్రీ పాఠశాలల్లో 6, 7, 8 తరగతుల్లో ప్రవేశాలకు ప్రవేశ పరీక్షలు నిర్వహించాలని

2 లో..

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభించిన ప్రధాని



- టీసీఎస్, సీ-డాట్, తేజస్ నెట్‌వర్క్స్‌తో కలిసి పూర్తి దేశీయంగా రూపకల్పన

మన గళం, న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ

2 లో..



## దుర్గా మాత నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టీజీ వెంకటేష్

మనగళం, కర్నూలు సిటీ : శ్రీ దుర్గా మాత నిమజ్జన మహోత్సవం అక్టోబర్ 4వ తేదీ జరగనున్న నేపథ్యంలో శనివారం ఏర్పాట్లను మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ పరిశీలించారు. తుంగభద్రా నది తీరంలో ఉన్న సంకల్బాగ్ నందు ప్రతి ఏటా దుర్గ మాతల విగ్రహాలను నిమజ్జనం చేస్తారు. అలాగే ఈ ఏడాది కూడా విగ్రహాల నిమజ్జనానికి సంబంధించి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు మాజీ రాజ్యసభ సభ్యులు తన వంతుగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ మాట్లాడుతూ ప్రతి ఏడాదికి నగరంలో దుర్గామాత విగ్రహాల సంఖ్య పెరుగుతుందన్నారు. అలాగే ఈ ఏడాది కూడా వందకు పైగా విగ్రహాలు నిమజ్జనానికి తరలి రానున్నట్టు ఆయన తెలిపారు. కర్నూల్ నగర

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు జిల్లా ఆస్పరికి చెందిన పి.కేశవరెడ్డికి ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం కింద అందిన ఆర్థిక సహాయాన్ని ఎంపీ తన కార్యాలయంలో లబ్ధిదారుడికి అందజేశారు. కేశవరెడ్డి ఆరోగ్య సమస్యలతో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందాడు. అనంతరం వైద్య ఖర్చుల సహాయం కోసం ఎంపీ నాగరాజును సంప్రదించి సీఎం రిలీఫ్ ఫండ్ కి దరఖాస్తు చేసుకోగా రూ.3,09,470 మంజూరు అయ్యాయి. సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆర్థిక సహాయం అందేందుకు సహకారం అందించిన ఎంపీ కి లబ్దిదారుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఖర్చు చేస్తుందన్నారు.

## ఆర్‌ఎస్‌ఎస్‌కు నేటితో వందేళ్లు



మన గళం, నాగపూర్ : రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఏర్పాటు చేసి నేటికి వందేళ్లు అయ్యింది. డాక్టర్ కేశవ్ బలిరాం హెడ్గేవర్ ఈ సంస్థను ప్రారంభించారు. ఆయనతో పాటు మరో 17 మంది దీనిలో భాగస్వామ్యులయ్యారు. సెప్టెంబర్ 27, 1925 విజయదశమి రోజున ఆర్‌ఎస్‌ఎస్‌ను స్టార్ట్ చేశారు. వందేళ్ల సందర్భంగా ఏడాది పాటు సంబరాలు నిర్వహించనున్నారు.

2 లో..

## విజయవాడలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవం

- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి పెమ్మసాని



2 లో..

మన గళం, విజయవాడ :

విజయవాడలో శనివారం జరిగిన బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ క్వాంటం మిషన్‌ను ముందుకు తీసుకెళ్తున్నారని గుర్తుచేశారు. అందులో భాగంగానే అమరావతిలో ఈ



## శాసనమండలిలో ఆరు ముఖ్య బిల్లులకు ఆమోదం

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సమావేశాలు శుక్రవారం ముగిశాయి. విద్య, ఉద్యోగ నియామకాలు, వ్యవసాయం వంటి కీలక రంగాలకు సంబంధించిన ఆరు ముఖ్యమైన బిల్లులకు సభ ఆమోదం తెలిపిన అనంతరం, ఛైర్మన్ మోషేన్ రాజు మండలిని నిరవధికంగా వాయిదా వేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్యను ప్రోత్సహించే దిశగా

2 లో..

## స్వదేశీయంగా బలోపేతం చేసేందుకు కసరత్తు



మన గళం, న్యూఢిల్లీ : భారతీయ రక్షణ రంగాన్ని స్వదేశీయంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఇండియన్ ఆర్మీ ఇవాళ టెండర్ జారీ చేసింది. అనంత శస్త్ర సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్ వెపన్ వ్యవస్థను ఖరీదు చేయనున్నది. అయిదు లేదా ఆరు రెజిమెంట్ల మిస్సైళ్ల వ్యవస్థను ఖరీదు చేసేందుకు సుమారు 30 వేల కోట్ల టెండర్‌ను ఇండియన్ ఆర్మీ

2 లో..

## సుప్రీంకోర్టు మెట్లెక్కిన 11 ఏళ్ల బాలుడు



నిర్ణయించింది. ఈ పరీక్షలు ఉచిత, నిర్బంధ విద్యాహక్కు చట్టం-2009 స్ఫూర్తికి విరుద్ధమని జన్మేశ్ తన పిటిషన్‌లో స్పష్టం చేశాడు. తాను 2025-26 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశం కోసం దరఖాస్తు చేసుకున్నానని, జులై 23న ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ మేరకు సెప్టెంబర్ 13న పరీక్ష కూడా రాశానని తెలిపాడు. అయితే, ప్రభుత్వ పాఠశాలల్లో 6 నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు ఎలాంటి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించరాదని విద్యాహక్కు చట్టం స్పష్టంగా చెబుతోందని పిటిషన్‌లో గుర్తుచేశాడు. ఈ ప్రవేశ పరీక్షల విధానం వల్ల పేద, వెనుకబడిన వర్గాల విద్యార్థులు నాణ్యమైన విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను తక్షణమే రద్దు చేసి, పరీక్షలకు బదులుగా లాటరీ పద్ధతిలో ప్రవేశాలు కల్పించాలని కోరాడు. మరోవైపు, జాతీయ విద్యా విధానం ప్రకారం ఈ సీఎం శ్రీ పాఠశాలలను ప్రత్యేక సౌకర్యాలతో అభివృద్ధి చేస్తున్నట్లు దిల్లీ ప్రభుత్వం చెబుతోంది. అయినప్పటికీ, విద్యాహక్కు చట్టంలోని ప్రాథమిక నిబంధనలను ఈ పాఠశాలలు కూడా పాటించాల్సిందేనని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదిస్తున్నారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు త్వరలో విచారణ చేపట్టే అవకాశం ఉంది.

## స్వదేశీయంగా బలోపేతం చేసేందుకు కసరత్తు

జారీ చేసినట్లు తెలుస్తోంది. పాకిస్థాన్, చైనాతో ఉన్న సరిహద్దుల్లో రక్షణ వ్యవస్థను బలోపేతంచేయాలన్న ఉద్దేశంతో సర్ఫేస్ టు ఎయిర్ మిస్సైల్‌ను ఖరీదు చేసే ఆలోచన ఉన్నది. భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బీఈఎల్) సంస్థకు ఇండియన్ ఆర్మీ టెండర్ ఇచ్చింది. అనంత శస్త్ర ఎయిర్ డిఫెన్స్ మిస్సైల్ సిస్టమ్‌ను డీఆర్డీవో డెవలప్ చేఇంది. గతంలో ఈ మిస్సైల్‌ను క్విక్ రియాక్షన్ సర్ఫేస్ టుఎయిర్ మిస్సైల్ సిస్టమ్‌గా పిలిచేవాళ్లు. 30 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. దీని ద్వారా భారతీయ సైన్యానికి చెందిన వైమానిక రక్షణ వ్యవస్థ బలోపేతం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆపరేషన్ సింధూర్ సమయంలో ఈ మిస్సైల్ వ్యవస్థ పాకిస్థాన్ డ్రోన్లను సమర్థవంతంగా అడ్డుకున్నది. భారతీయ ఆర్మీకి చెందిన ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ.. ఎంఆర్ - సామ్, ఆకాశ్‌తో పాటు ఇతర చిన్న తరహా ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలను ఆపరేట్ చేస్తున్నది. ఆపరేషన్ సింధూర్ తర్వాత కొత్త మిస్సైల్ వ్యవస్థ కొనుగోలు కోసం డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ క్లియరెన్స్ ఇచ్చింది.



## దుర్గా మాత నిమజ్జనోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన టీజీ వెంకటేష్

ప్రజలందరూ కుల మతాల కతీతంగా ప్రతి ఏడాది దుర్గామాత నిమజ్జనోత్సవం లో పాల్గొంటున్నారని, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో పాల్గొనాలని ఆయన కోరారు. తుంగభద్ర నదిలో నీటి ప్రవాహం ఉన్నందువలన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. నిమజ్జన మహోత్సవానికి వస్తున్న భక్తులందరికీ ముఖ్యంగా మహిళలకు, పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా ఏర్పాటు చేస్తున్నట్లుగా టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపాల్ బాబు, దాశెట్టి శ్రీనివాసులు, విట్టల్ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ప్రారంభించిన ప్రధాని

చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది.

**- భారత టెక్ దిగ్గజాల భాగస్వామ్యం**

ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు.

ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

## విజయవాడలో బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభోత్సవం

అత్యాధునిక కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబుతో పాటు కేంద్ర టెలికమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ కేశినేని శివనాథ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, బీఎస్ఎన్ఎల్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. సాంకేతిక రంగంలో ప్రతి పదేళ్లకు ఒకసారి కొత్త ఆవిష్కరణలు వస్తుంటాయని, టెక్నాలజీలో మార్పును ఎవరూ ఆపలేరని అన్నారు. బీఎస్ఎన్ఎల్ 4జీ సేవల ప్రారంభంతో ప్రభుత్వ రంగ సంస్థ సేవలు మరింత విస్తృతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన 4జీ టెక్నాలజీని ప్రారంభించడం శుభపరిణామమని అన్నారు. ఇక, వచ్చే ఏడాది జనవరి నాటికి అమరావతిలో రాష్ట్రంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. భవిష్యత్తులో భద్రతా పరమైన అంశాలకు క్వాంటం కంప్యూటింగ్ వ్యవస్థలు ఎంతో కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు.



## శాసనమండలిలో ఆరు ముఖ్య బిల్లులకు ఆమోదం

ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇందులో భాగంగా అమరావతిలో అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన బిల్లుకు మండలి ఆమోదముద్ర వేసింది. దీంతో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల చట్టం, ఏపీ వర్సిటీల సవరణ బిల్లులకు కూడా సభ ఆమోదం లభించింది. ఈ చట్టాల ద్వారా ప్రైవేటు విద్యాసంస్థల పర్యవేక్షణ మరింత పటిష్టం కానుంది. ఉద్యోగ నియామకాలకు సంబంధించి ప్రవేశపెట్టిన బిల్లు కూడా ఆమోదం పొందింది. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, వేతనాల చెల్లింపులో మరింత పారదర్శకత తీసుకురావడమే ఈ బిల్లు లక్ష్యం. ఈ చట్ట సవరణలో భాగంగా, ప్రముఖ టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయి మైనేనిని డిప్యూటీ కలెక్టర్‌గా నియమించే ప్రతిపాదనకు మండలి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వ్యవసాయ, ఆర్థిక రంగాలకు సంబంధించి కూడా మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. వ్యవసాయ భూములను వ్యవసాయేతర అవసరాలకు మార్చే ప్రక్రియను సరళతరం చేసే బిల్లుకు ఆమోదం లభించింది. అదేవిధంగా, ఏపీ వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) సవరణ బిల్లు-2025ను కూడా సభ ఆమోదించింది. సామాజిక సంస్కరణలో భాగంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చట్టాల నుంచి 'కుష్టువ్యాధి' అనే పదాన్ని తొలగించే సవరణకు కూడా మండలి ఆమోదం తెలిపింది. ఈ కీలక బిల్లుల ఆమోదం



అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడింది.

## ఆర్ఎస్ఎస్‌కు నేటితో వందేళ్లు



ఆర్ఎస్ఎస్‌కు దేశవ్యాప్తంగా 83 వేల శాఖలు ఉన్నాయి. లక్షల సంఖ్యలో వాలంటీర్లు ఉన్నారు. హిందువుల్లో ఐక్యత, క్రమశిక్షణ,క్యారెక్టర్ నిర్మాణం ఉద్దేశంతో హెడ్గేవర్ ఆ సంస్థను ప్రారంభించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పేరును ఓటింగ్ ద్వారా 1926లో ఫైనలైజ్ చేశారు. జరిపాపట్కా మండల్, భారతోదారక్ మండల్ పేర్ల కోసం ఓటింగ్ జరిగింది. నాగపూర్‌లో ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్నది. ఆ తర్వాత వార్ధాలో తొలి శాఖను ప్రారంభించారు. ఆ తర్వాత దేశవ్యాప్తంగా విస్తరించింది.

## రెడ్ బుక్ కు దీటుగా.... డిజిటల్ బుక్




ఇబ్బందులు పెట్టారని గుర్తు చేశారు. చట్టం అందరికీ ఒకేలాగా పని చేయాలని, అయితే కూటమి ప్రభుత్వ తీరు ఇందుకు వ్యతిరేంగా ఉందని విమర్శించారు. కొందరు పోలీసులు సైతం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని, అధికారం శాశ్వతం కాదనే విషయం తెలుసుకుని మసలుకోవాలని హెచ్చరించారు. అధికార బలానికి తలొగ్గి తప్పు చేసిన అధికారులను వదలమని, మా ప్రభుత్వం వచ్చిన వెంటనే భరతం పడుతామన్నారు. కూటమి నాయకులు అన్యాయాలను సహించొద్దని, ప్రజల పక్షాణ వైసీపీ శ్రేణులు ఎక్కడికక్కడ ఎదురించాలని, అండగా ఉంటామని ఈ సందర్భంగా కాటసాని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం పరిధిలోని మండలలా పార్టీ అధ్యక్షులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్ లు, అనుబంధ విభాగాల నాయకులు పాల్గొన్నారు.

# తీరం దాటిన వాయుగుండం

- **తెలంగాణ, ఏపీకి రెండు రోజుల పాటు వర్ష సూచన**
- **పలు జిల్లాలకు వాతావరణ శాఖ ఎల్లో అలర్ట్ జారీ**
- **ఉరుములు, మెరుపులతో పాటు ఈదురుగాలుల హెచ్చరిక**
- **తెలంగాణ, ఏపీలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు**

మన గళం, అమరావతి : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటడం, దానికి తోడు ద్రోణి కూడా కొనసాగుతుండటంతో తెలుగు రాష్ట్రాల్లో రానున్న రెండు రోజుల పాటు వర్షాలు దంచికొట్టనున్నాయి. ఈ మేరకు వాతావరణ శాఖ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది. పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తెలంగాణలో శని, ఆదివారాల్లో చాలా ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం తెలిపింది. ముఖ్యంగా శనివారం నిర్మల్, నిజామాబాద్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్‌నగర్ సహా పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడతాయని పేర్కొంటూ ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, కరీంనగర్, ఖమ్మం, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ వంటి ఇతర జిల్లాల్లోనూ భారీ వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. వర్షంతో పాటు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.

**- ఏపీలోనూ వాయుగుండం ప్రభావం**

అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ వాయుగుండం ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది. శనివారం కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. మిగిలిన ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడొచ్చని పేర్కొంది. తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించింది.

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం దక్షిణ ఒడిశాలోని గోపాల్‌పూర్ సమీపంలో తీరాన్ని దాటినట్లు అధికారులు తెలిపారు. ఇది పశ్చిమ దిశగా ఛత్తీస్‌గఢ్ వైపు కదులుతూ క్రమంగా బలహీనపడనుందని పేర్కొన్నారు. దీనితో పాటు తెలంగాణ, ఉత్తర కర్ణాటక నుంచి దక్షిణ మహారాష్ట్ర వరకు సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తులో ఒక ద్రోణి కొనసాగుతోందని, ఈ రెండింటి ప్రభావంతోనే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయని వివరించారు. మహారాష్ట్రలోనూ భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేశారు.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## రేపు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : కర్నూలు కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో సెప్టెంబర్ 29 వ తేదీ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుండి వినతులు స్వీకరించి పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా కేంద్రంతో పాటు అన్ని మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాలు, డివిజన్ స్థాయిలోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అదేవిధంగా అర్జీల పరిష్కారం సమాచారం కోసం 1100 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. అర్జీదారులు తమ దరఖాస్తు పరిష్కారం కాకున్నా, పరిష్కారం ఏ దశలో ఉందో సమాచారం తెలుసుకోవడం కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని విజ్ఞప్తి చేశారు.

## అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలి

– జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



మనగళం, కర్నూలు కలెక్టరేట్ : జిల్లాలో అధికంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తం కావాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి సూచించారు. రిజర్వాయర్లు, చెరువులు, లోతట్టు ప్రాంతాలు, నదీతీర ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేసి అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ, ఇరిగేషన్, పోలీస్, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులు సమన్వయం తో పని చేయాలని, ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. వాగులు, వంకల వద్ద నీటి ఉధృతి ఎక్కువగా ఉన్న చోట వాహన రాకపోకలు నిలిపివేయాలని, ప్రజలను సురక్షితమైన ప్రత్యామ్నాయ రహదారులపైకి మళ్లించాలని తెలిపారు. విద్యుత్ తీగల వల్ల ప్రమాదాలు జరుగకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో కూడా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు వర్షాల వల్ల ఏమైనా సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 08518 – 277305 కు ఫోన్ చేయాలని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## కార్యకర్తలకు అండగా ఉంటాం



మనగళం, కర్నూలు సిటీ : వైసీపీ కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటామని, ఎవ్వరూ అధైర్య పడాల్సిన అవసరం లేదని వైసీపీ నంద్యాల, కర్నూలు జిల్లాల అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, ఎస్వీ మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు టీజేఆర్ సుధాకర్ బాబు పేర్కొన్నారు. వైసీపీ కర్నూలు జిల్లా ఎస్సీ సెల్ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. పత్తికొండ మాజీ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి గారు,కోడుమూరు ఇంచార్జి ఆదిమూలపు సతీష్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను మాజీ సీఎం వైఎస్ జగన్ కొనసాగించారని గుర్తు చేశారు. గత వైసీపీ పాలనలో ఎస్సీల సంక్షేమం కోసం రూ. 67 వేల కోట్లను ఖర్చు చేసిన ఘనత వైఎస్ జగన్ కే దక్కిందన్నారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలంలో పాలకొలను గ్రామంలో ఎస్సీ వర్గానికి చెందిన రమేష్ పై అక్రమ కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. కూటమి నాయకుల మూలంగా ఇబ్బందులు పడిన... పడుతున్న వైసీపీ శ్రేణులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# నిజాయితీకి నిలువుటద్దం కోట్ల విజయభాస్కరరెడ్డి



మనగళం, కర్నూలు సిటీ : జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర రెడ్డి 24వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. డీసీసీ కార్యాలయంలో కోట్ల చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదేవిధంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కోట్ల సర్కిల్ లోని కోట్ల విజయ భాస్కర రెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల్పించారు. ఈ సందర్భంగా కోట్ల సేవలను మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు, సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని బాషా గుర్తు చేశారు. జిల్లాపరిషత్ చైర్మన్ గా, శాసనసభ్యునిగా, పార్లమెంటు సభ్యునిగా, కేంద్ర మంత్రిగా, రెండు పర్యాయాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన మహానేత కోట్ల విజయభాస్కర్ రెడ్డి అని, నిజాయితీకి నిలువుటద్దమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ జిల్లా అధ్యక్షుడు బతుకన్న, నాయకులు ఎన్ సీ బజారన్న, షేక్ ఖాజా హుస్సేన్, లాజరస్, సుబ్రహ్మణ్యం, సత్యరాజు, ఆర్ ప్రతాప్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కోట్ల విజయభాస్కర్ రెడ్డికి ఘన నివాళి



మనగళం, కర్నూలు సిటీ : దివంగత ముఖ్యమంత్రి కోట్ల విజయభాస్కర్ రెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం ఘనంగా నివాళులర్పించారు. డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వై నాగేశ్వర యాదవ్ ఆధ్వర్యంలో కర్నూల్ లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఘాటులో ఈ కార్యక్రమం నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నివాళులర్పించారు. అదేవిధంగా పాత కంట్రోల్ రూమ్ వద్ద ఉన్న కోట్ల కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి కోట్ల సేవలను నాయకులు గుర్తు చేశారు.

## రిచ్ ధాగా ఫ్యాషన్ షో రూమ్ ప్రారంభం




మనగళం, కర్నూల్ నగరంలో బిర్లా కాంపౌండ్ రిచ్ దాగా ఫ్యాషన్ షో రూమ్ సంస్థను స్థానిక ఇన్చార్జి లక్ష్మి శనివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నాణ్యమైన మెయిన్స్ వేర్, కిడ్స్ వేర్, ఉమెన్స్ వేర్ దుస్తులు సరసమైన ధరలకు విక్రయిస్తున్నట్లు ఆమె తెలిపారు .ప్రారంభం రోజు 50 శాతం డిస్కౌంట్తో ప్రత్యేక ఆఫర్ కింద విక్రయిస్తున్నట్లు తెలిపారు . ఈ సంస్థ మార్కెట్ అనుగుణంగా అందరూ మెచ్చే డిజైన్లతో మరియు అందరికీ అందుబాటు ధరలలో మా షాపులో డ్రెస్సెస్ లభించునని లక్ష్మి తెలిపారు.

# జిల్లాలో పర్యాటక అభివృద్ధికి కృషి

– పర్యావరణాన్ని కాపాడుకుందాం – జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి





మనగళం, కర్నూలు సిటీ : జిల్లాలో పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని విధాలా కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ సునయన ఆడిటోరియం లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యాటకదినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ జిల్లాలో రూ. 14 కోట్లతో 5 టూరిజం ప్రాజెక్టులను అభివృద్ధికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించారన్నారు. మనకు వారసత్వంగా వచ్చిన పర్యాటక కేంద్రాలను, కొత్తగా ఏర్పాటు చేసుకునే పర్యాటక కేంద్రాలను కూడా ఎల్లపుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. మనం ఇంకా ప్లాస్టిక్ బాటిళ్లలో ఉండే నీరు తాగి మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పాడు చేసుకుంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఇళ్లలో, కార్యాలయాల్లో ఏసీ , కరెంటు వాడకాలను తగ్గించి పర్యావరణాన్ని కాపాడేందుకు కృషి చేయాలని కోరారు. సోలార్ పవర్ , విండ్ పవర్ వంటి వాటిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి కర్బన ఉద్గారాలు లేకుండా పర్యావరణాన్ని కాపాడుతూ, పవర్ అందించే చర్యలు తీసుకుంటోందన్నారు. జిల్లాలో పారిశ్రామికాభివృద్ధి గణనీయంగా పెరుగుతోందని, తద్వారా పర్యాటక రంగం కూడా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. కర్నూలు జిల్లాలో వేదవతి, గుండ్రేవుల మొదలగు నీటి ప్రాజెక్టులు పూర్తి అయితే భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, అందుకోసం కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో కేవలం 7% మాత్రమే అడవులు ఉన్నాయని దీన్ని 50% కి పెంచే దిశగా కృషి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. మన ప్రాంతంలో వ్యవసాయంలో అధిక శాతంలో పురుగుమందులు వాడకం జరుగుతూ ఉందని, దీనిని పూర్తిగా అరికట్టి ప్రకృతి వ్యవసాయం ప్రోత్సహించే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే పంట మార్పిడి వల్ల భూముల్లో ఉన్న సారం కోల్పోయే అవకాశం ఉండదన్నారు. మహిళలు ప్రభుత్వం ద్వారా మంజూరయ్యే రుణాలను వినియోగించుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. జిల్లాలో 56% మాత్రమే అక్షరాస్యత ఉన్నదని, దీనిని గణనీయంగా పెంచే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆడపిల్లలను కనీసం డిగ్రీ వరకు చదివించే చర్యలు తీసుకోవాలని, ఎన్ని కష్టాలు ఉన్నప్పటికీ వారి చదువు ఎటువంటి పరిస్థితిలోనూ ఆగిపోరాదన్నారు. డిగ్రీ ఉంటేనే ఉద్యోగ అవకాశాలు ఉంటున్నాయని, ప్రతి ఒక్కరు డిగ్రీ పూర్తి చేసుకునే చర్యలు తీసుకొని తమ లక్ష్యాన్ని సాధించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా అందరికీ 45వ ప్రపంచ పర్యాటక దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా కలెక్టర్ తెలియజేశారు. జిల్లా పరిషత్ సీఈవో నాసరరెడ్డి మాట్లాడుతూ...జిల్లాలో కొండారెడ్డి బురుజు,గోల్ గుమ్మజ్ లాంటి అద్భుతమైన కట్టడాలు ఉన్నాయని తెలిపారు. కొన్ని దేశాలు కేవలం పర్యాటకం పైనే మనుగడ సాధిస్తున్నాయని, కావున పర్యాటకాన్ని అభివృద్ధి చేసుకొని జిల్లా అభివృద్ధి చెందాలని కోరారు. టూరిజం శాఖ సలహాదారులు , టీజీవి కళాక్షేత్రం అధ్యక్షులు కళారత్న పత్తి ఓబులయ్య మాట్లాడుతూ... జిల్లాలో కేతవరం , జొన్నగిరి వంటి ప్రాంతాలలో తెలుగులో శాసనాలు ఉన్నాయని, జిల్లాలో కొండారెడ్డి బురుజు తదితర అద్భుతమైన పర్యాటక ప్రాంతాలు ఉన్నాయని తెలిపారు. జిల్లా టూరిజం, డివిజనల్ అధికారి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ స్పెయిన్ దేశంలో ప్రపంచ పర్యావరణ ఆర్గనైజేషన్ 45 సంవత్సరాల కిందట ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 27న ప్రపంచ పర్యాటక దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు.



కర్నూలు జిల్లాలో శిల్పారామంను ఏర్పాటు చేస్తున్నామని , స్థానికంగా హరిత హెూటల్ ను పర్యాటకులను ఆకర్షించే విధంగా మూడు కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారులు చారిత్రక వివరాలు తెలుపుతూ చేసిన నృత్య ప్రదర్శనలు, మోహన్ బాబు చేసిన డాన్సింగ్ డాల్స్ ప్రదర్శనలు , గురవయ్యాల నృత్యం, కోలాటం ఆహుతులను అలరించాయి. జిల్లా కలెక్టర్ వారికి జ్ఞాపికలు అందజేశారు. సమావేశంలో డీఆర్ఓ వెంకటనారాయణమ్మ, డిస్ట్రిక్ట్ టూరిజం డివిజనల్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ, జడ్పీసీఈఓ నాసర రెడ్డి,హౌసింగ్ పీడీ చిరంజీవి, సీఈవో సెట్కూర్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్ఐఓ లాలెప్ప, డీఎస్ఓ రాజా రఘువీర్ , ఎస్ డీసీ నాగ ప్రసూన లక్ష్మి,ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఎస్డిసి కొండయ్య, డీఆర్ డీఏ పీడీ రమణారెడ్డి, సీపీవో భారతి, తహసీల్దారులు రమేష్, రవి , శ్రీనాథ్, టీజీవీ కళా క్షేత్రం కళారత్న పత్తి ఓబుళయ్య, టూరిజం శాఖ సిబ్బంది, ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి




మనగళం, కోడుమూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను పేదలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ నేత వేల్పుల గోపాల్ సూచించారు. కోడుమూరు అసెంబ్లీ రూరల్ మండలం బీజేపీ కార్యాలయంలో శనివారం ఆయన పేదలకు పింఛన్ దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆర్థికావృద్ధికి కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు. అర్హులందరికీ పింఛన్ మంజూరు చేయించేందుకు అధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు బెస్త ఈరన్న, హుసేన్ బీ, రాజేశ్వరి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవ సాగర్ కు భారీగా వరద నీరు

## 2 గేట్లు ఎత్తి దిగువకు 15,000 క్యూసెక్కులు నీటిని విడుదల

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లాలోని దామోదరం సంజీవయ్య సాగర్ గాజులదిన్నె ప్రాజెక్టకు భారీగా వరదనీరు చేరుకుంది తుపాను ప్రభావంగా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ ప్రాంతాల నుండి ఇన్ ఫ్లో 20,000 క్యూసెక్కులు వచ్చి ప్రాజెక్టుకు చేరుతుండడంతో ప్రాజెక్ట్ అధికారులు అవుట్ ఫ్లో 2 గేట్లు ఎత్తి దిగువకు 15,000 క్యూసెక్కులు నీటిని విడుదల చేశారు ఈ సందర్భంగా ఇరిగేషన్ అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు హంద్రీ పరివాహక ప్రాంతంలో ఎవరు వెళ్లకూడదని అధికారులు ప్రజలను ఉద్దేశించి సూచనలు అందించారు గాజులదిన్నె ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం. 4.5 టిఎంసి ప్రస్తుత సామర్థ్యం 4.4 టిఎంసి ఉందని ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారులు తెలియజేశారు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నదిలోకి ఎవరు వెళ్లకూడదని హంద్రి నది పరివాహక ప్రజలందరికీ హెచ్చరికలు జారీ చేశారు.





# కోడుమూరు మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ.





మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్మార్ట్ కార్డుల పంపిణీ ను పారదర్శకంగా రూపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కోడుమూరు మండల కన్వీనర్ రామకృష్ణా రెడ్డి అన్నారు. కోడుమూరు పట్టణంలోని 13 వ వార్డు నందు స్మార్ట్ కార్డుల పంపిణీ చేశారు. కోడుమూరు నియోజకవర్గ సీనియర్ నాయకులు కర్నూలు జిల్లా కేడీసీసీబి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గం శాసనసభ సభ్యులు బొగ్గుల దస్తగిరి ఆదేశాల మేరకు శనివారం 13వ షాపు కోడుమూరు టౌన్ నందు టిడిపి నాయకుడు 13వ షాపు డీలర్ బోయ కృష్ణ ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోడుమూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కార్మిక విభాగం నియోజవర్గ నాయకులు బి.గోపాల్ నాయుడు, బిజెపి మండల అధ్యక్షులు కప్పట్రాళ్ల మహేష్ నాయుడు, గోరంట్ల గ్రామ సర్పంచ్ సద్దల బాలకృష్ణ, చేనేత నాయకులు భాస్కర్, టిడిపి నాయకుడు బలరాముడు, వికలాంగుల జిల్లా నాయకుడు సురేష్ నాయుడు, వాల్మీకి నేత బీసీ కాలనీ ఈరన్న, గ్రామ విఆర్ఓ బోయ తలారి ఎల్లప్ప అలాగే కోడుమూరు పట్టణంలోని స్థానిక ఎరుకల బావి సమీపంలో ఉన్న మూడవ వార్డు డీలర్ మాధవస్వామి రేషన్ దుకాణం నందు కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు గాజులదిన్నె ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కే.ఈ మల్లికార్జున గౌడ్, కోడుమూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బిపి ఎల్లప్ప నాయుడు పట్టణ టిడిపి అధ్యక్షులు గంగాధర్ నాయుడు, బి బలరాం, బి లక్ష్మన్న ఇంతియాజ్ భాష, ఎం మునిస్వామి బి శ్రీనివాసులు వీఆర్వోలు ఎల్లప్ప పరమేశు డీలర్లు శేఖర్ శివ రాముడు పురుషోత్తం సురేష్ , అలాగే ఎర్రదొడ్డి గ్రామంలో చిల్లబండ భాష ఆధ్వర్యంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో నాగరాజు, సుంకన్న, శేఖర్, వెంకటస్వామి గొల్ల నాగేంద్ర, శివరాముడు తదితరులు పాల్గొన్నారు.

# రహదారి ప్రమాదాల నియంత్రణే లక్ష్యం





మనగళం, కర్నూలు క్రైం : ప్రతి శనివారం రోడ్డు భద్రత పై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీసు అధికారులకు కర్నూలు రేంజ్ డీఐజీ డాక్టర్ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాలు జారీ చేశారు. వాహనదారులు రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని తెలిపారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆయా పోలీసుస్టేషన్ పరిధులలో పోలీసు అధికారులు ప్రజలకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనల పై సమావేశాలు నిర్వహించి, అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. బైక్ లు నడిపే వారు ఖచ్చితంగా హెల్మెట్లు ధరించే విధంగా , ఓవర్ స్పీడ్ , ఓవర్ లోడ్ తో వాహనాలు వెళ్ళకుండా, డ్రంకెన్ డ్రైవ్ చేయరాదని తదితర రోడ్డు భద్రత ప్రాముఖ్యతల పై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాల్లో ప్రజలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు భద్రత, అసాంఘిక కార్యకలాపాల మూలంగా జరిగే నష్టాలపై అవగాహన కల్పించారు.

# మాజీ ఎమ్మెల్యే కాటసానిని కలిసిన పెద్దన్న



మనగళం, కల్లూరు : వైసీపీ నంద్యాల జిల్లా అధ్యక్షుడు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిని శనివారం ఆ పార్టీ ఎస్పీ సెల్ రాష్ట్ర సెక్రటరీగా నియమితులైన ఎం పెద్దన్న మర్యాదపూర్వకంగా కలిశారు. కాటసానికి పెద్దన్న పూలమాల వేసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వారితో కాటసాని మాట్లాడుతూ కష్టపడే కార్యకర్తలకు పదవులు వస్తాయన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కాటసాని రాంభూపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కల్లూరు అర్బన్ 33వ వార్డ్ కార్పొరేటర్ నరసింహులు, రంగప్ప, సుధాకర్, కాశన్న, తెలుగు భాస్కర్, కురువ భాస్కర్, పాలకోలను రమేష్, అంజి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# చిన్న కార్ల కోసం ఉద్గారాల విడుదలలో నిబంధనలను సడలించే యోచనలో ప్రభుత్వం

మనగళం,చిన్న కార్లకు సంబంధించి ప్రభుత్వం కఠినమైన ఇంధన సామర్థ్య నిబంధనలను తీసుకురానుంది. ఈ మేరకు నిబంధనల ముసాయిదా విడుదల చేసింది. ప్రస్తుత కార్పొరేట్ సగటు ఇంధన సామర్థ్య నిబంధనల ప్రకారం, అనుమతించదగిన కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాల పరిమాణం వాహన బరువుతో ముడిపడి ఉంది. 3,500 కిలోల కంటే తక్కువ బరువున్న అన్ని ప్రయాణీకుల కార్లకు ఇది వర్తిస్తుంది. దీన్ని 909 కిలోలు అంతకంటే తక్కువ బరువున్న, నాలుగు మీటర్ల కంటే తక్కువ పొడవున్న పెట్రోల్ కార్లకు సవరించేలా బ్యూరో ఆఫ్ ఎనర్జీ ఎఫిషియెన్సీ ప్రతిపాదించింది. దీనివల్ల చిన్న కార్లకు కొంత ఉపశమనం లభిస్తుంది. చిన్న కార్లు గతంలో కంటే కొంచెం ఎక్కువ కార్బన్ డయాక్సైడ్ విడుదల చేయడానికి అనుమతించవచ్చు. ఈ కొత్త నియమాలు చిన్న, తక్కువ ధర కార్లను తయారు చేసే కార్ల కంపెనీలకు సహాయపడతాయి. ముఖ్యంగా దేశంలో మధ్యతరగతి వర్గం సరసమైన కార్లను కొనేందుకు ఆస్కారం పెరుగుతుంది. ఇదే సమయంలో చిన్న వాహనాలను తయారు చేసే కంపెనీలపై ఒత్తిడిని తగ్గించినట్టు అవుతుంది. మరీ ముఖ్యంగా ఈ విభాగంలో కార్లను తయారు చేసే కంపెనీ మారుతి సుజుకికి ఎక్కువ ప్రయోజనం లభిస్తుంది. ఈ కారణంగానే శుక్రవారం కంపెనీ షేర్లు పెరిగాయి.

# కోడుమూరు నందు శరన్నవరాత్రుల ఆరవ రోజు

## శ్రీ వారాహి దేవి రూపంలో కొలువుతీరిన శ్రీ మాతా అంబా భవాని



మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలోని స్థానిక శ్రీరాముని దేవాలయంలో శ్రీ సోమవంశ సహస్రర్జున క్షత్రియ (ఖత్రి) సమాజ్, కోడుమూరు దసరా నవరాత్రుల శుభ సందర్భంగా ఈరోజు రాములవారి దేవాలయ సన్నిధిలో శ్రీ అంబా భవాని మాతకు ఆరవ రోజు అమ్మవారిని శ్రీ వారాహి దేవిగా అత్యంత వైభవముగా పూల అలంకరణ చేసి సమాజ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో పుష్పార్చన కార్యక్రమము మరియు లలిత సహస్రనామ పారాయణము భక్తులతో చేయించారు తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఎస్ఎస్కే సమాజ్ అధ్యక్షులు మిస్కిన్ రాంప్రసాద్ ఆధ్వర్యంలో జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు జీతూరి రవికుమార్, సెక్రెటరీ నాగరాజు, కోశాధికారి,పులుమామిడి వెంకటేశ్వర్లు(బాబు) మరియు యువజన అధ్యక్షులు పులుమామిడి రవికుమార్ , మీస్కిన్ వెంకటరమణ, మరియు కీర్తిశేషులు గట్టు మల్లికార్జున వెంకటేశ్వర్లు గారి కుమారులు మరియు భోజరాజు మోహన్ రావు కుమారులు భోజరాజు కార్తీక్ మరియు సమాజపు కుటుంబ సభ్యులు మరియు ఎస్ఎస్కే సమాజ్ మహిళలు అలాగే గ్రామ ప్రజలందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ అంబా భవాని మాత అమ్మవారిని భక్తితో దర్శించి అమ్మవారి



దీవెనలు అందుకున్నారు అనంతరం ఎస్ఎస్కే సమాజ్ వారు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను ఎంతో భక్తితో స్వీకరించారు

# సంపాదకీయం

కూలుతున్న హిమాలయాలు

కొండచరియలు విరిగిపడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుని చర్యలు కావని శాస్త్ర విజ్ఞానం మనకి చెబుతూనే ఉంది. దీనికి కారణం పర్యావరణ విధ్వంసం, కార్పొరేట్ దురాశ, రాజకీయ నిర్లక్ష్యమే! హిమాలయాలు ప్రమాదంలో ఉన్నాయి.ఇటీవలి ఘటనలు పంజాబ్‌లో వరదలు, జమ్ముకాశ్మీర్‌లో హఠాత్తుగా కురిసిన కుండపోత వానలు ఉత్తరాఖండ్‌లో బురదమేట వేయడంతో గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకు పోవడం, ఒకప్పుడు తాత్కాలిక ప్రకృతి వైపరీత్యాలుగా పరిగణించబడేవి. కాని, నేడు నిరంతర పరిణామాలైపోయాయి. ఒక్కరాత్రి కురిసిన కుండపోత వాన శతాబ్దాల మానవ నివాసాల్ని తుడిచిపెట్టేయడం ఒక భయానక, సాధారణ ఘటనగా మారిపోయింది. ఇదంతా ఒక క్రూరమైన పరిస్థితికి దారితీస్తుంది. ముందు మీడియా వాలిపోతుంది. జరిగిన దుర్ఘటనను, దాని ఫొటోలను, అక్కడి బీభత్సాన్ని ప్రపంచానికి వెదజల్లుతుంది. రాజకీయ నాయకులు సంతాప సందేశాల్ని వెళ్లగక్కుతారు. "వీరోచిత"మైన తాత్కాలిక ఉపశమన చర్యలు ప్రకటిస్తారు. కెమేరాలు అవతలికి పోగానే చేసిన వాగ్దానాలు గాల్లో కలిసిపోతాయి. మరో ఉపద్రవం వచ్చేంతవరకు చెవులు చిల్లులు పడేంత నిశ్శబ్దం అలుము కుంటుంది. పొంచి వున్న అసలు జబ్బును కాక రోగ లక్షణాలకు గోశాయి చిట్కాలు వేయటం మన పాలకులకు అలవాటైపోయిన విద్య. ఇటీవలి దుర్ఘటన ఒక సంక్షోభం. అది అర్థం కావాలంటే పైపైన చూస్తే చాలదు. లోతుల్లో కెళ్లి పరిశీలించాలి. పాలకులు చెప్పే అభివృద్ధి నమూనా ఎంతటి బోలైందో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు ఏమి చెప్తున్నారో వినాలి. ఉత్తరాఖండ్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పి.సతి "ప్రస్తుత ప్రమాదకర వర్షాలకు కారణం ఒక అరుదైన ప్రమాదకర వాతావరణ మార్పుల 'కాక్ టెయిల్' అంటారు" ఉత్తర భారతదేశంలో వర్షాలు ఏడాదిలో రెండు పద్ధతుల్లో పడ తాయట. ఒకటి నైరుతి రుతుపవనాలు. రెండు పశ్చిమానున్న కల్లోల పరిస్థితివల్ల. రెండవది చలికాలంలో రాగా, మొదటిది ఎండాకాలంలో వస్తుంది. ఏమైనా, కొన్ని సందర్భాల్లో నైరుతీ వర్ష రుతువు జూన్ నుండీ సెప్టెంబరు మధ్య ఎండాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో చురుగ్గా ఉంటోంది. పడమటి కల్లోల పరిస్థితులు కూడా ఇదే సమయంలో అదనంగా, అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన పరిస్థితులు విపరీతమైన తేమతో కలిసి హిమాలయాలవైపు కదుల్తాయి. ఇది మూడురకాల తేమ సంగమించే పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయి. ఇది పశ్చిమ హిమాలయాల్లోనూ, ఒకింత మధ్య హిమా లయాల్లోనూ విపరీత వర్షపాతానికి కారణమవుతున్నది. ఇది వారం దాకా కొనసాగుతోంది. 2013లో కేదార్‌నాథ్‌లో వచ్చిన వరదల ఉపద్రవానికి కారణమైంది. నేటి పరిస్థితికీ అదే కారణం. అల్పపీడన ద్రోణి ఉత్తరాఖాండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకరించి ఉండింది. దీనివల్ల తూర్పునున్న కాళీనది నుండి సట్లెజ్ వరకు 16, 17 నదులకు ఏకకాలంలో వరదలొచ్చాయి. ఇటీవలి వరకు ఈ అల్పపీడన ద్రోణి పశ్చిమ హిమాలయాలపై నుంది. కాశ్మీర్ నుండి ఉత్తరాఖాండ్ వరకు ప్రతి నది ప్రమాద సూచికకు దగ్గరిగా లేదా దాటి ప్రవహిస్తున్నాయి. ఈ కాలంలో మైదాన ప్రాంతంలో విస్తృతంగా వరదలొస్తున్నాయి. ఈ వరదలకు కారణం పర్యావరణ మార్పులేననేది స్పష్టం. పైగా వర్షాకాలంలో పూర్తి మార్పులు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితి గతంలో అరుదుగా చూసేవారం. నేడు హిమాలయ పర్యావరణ వ్యవస్థ పెళుసు(ఫ్రైజైల్)గా తయారైంది. వాతావరణ పరిస్థితులు భారీవానలకు కారణమైతే, మానవ చేష్టలు ఈ వాతావరణ మార్పులను మానవ కారక మహావిపత్తుగా మార్చాయి. ఇది ప్రకృతి కారక సంక్షోభంకాదు. ఇది ప్రాధాన్యతల వల్ల ఏర్పడిన సంక్షోభం. మనం ఎలా అభివృద్ధి చెందాలో, ఎవరికోసం అభివృద్ధి చెందాలో నియంత్రించకపోతే మన నిర్లక్ష్యాన్ని హిమాలయాలు గుర్తుచేస్తూనే ఉంటాయి. హిమాలయాల వయసు తక్కువ. భూమి పలకల కదలికల (టెక్టానిక్ మూవ్‌మెంట్) వల్ల ఏర్పడ్డాయి. అందుకే భారీ నిర్మాణాలు ఇక్కడ జరుగరాదు. చాలా ఆచితూచి నిర్మాణాలు జరపాలి. నేడు దీనికి భిన్నంగా జరుగు తోంది. అది ప్రమాదకరమైంది. అడవుల విధ్వంసం, భారీ ప్రాజెక్టుల కోసం జరిగే బ్లాస్టింగులు, నదీ గర్భంలో జరిగే ఇసుక తవ్వకాలు, నిలకడలేని చోట జరిగే నిర్మాణాలు ఇప్పటికే పెళుసైన హిమాలయాల్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఎంతవరకూ మానవ కార్యకలాపాలు అనుమతించగలవో హిమాలయాలకు ఒక లెక్కుంది. కాని విపరీతమైన నిర్మాణాలు, ప్రణాళికలేని టూరిజం, అన్ని వాతావరణాలకు (ఆల్ వెదర్) సరిపోయే రోడ్ల పేర నిర్మించిన చార్‌ధామ్ రోడ్డు వంటివి ఈ లెక్కను దాటుతున్నాయి. ఇవన్నీ ఈ ప్రాంతాన్ని మరింత దుర్బలంగా తయారు చేస్తున్నాయి. మనం వెంటనే కదలకపోతే పర్యావరణం మళ్లీ మార్చ వీలులేని స్థితికి నెట్టబడుతుంది. దానివల్ల మైదాన ప్రాంత ప్రజలతో సహా కోట్లాది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడతాయి. గత కొద్ది దశాబ్దాలుగా హిమాలయాల కథ ఈ ప్రమాదకర పరిణామంలో ఉంది. నదుల వెంట నిర్మించిన రోడ్లు పథకంలేని పట్టణీకరణకు గుర్తుగా మిగి లాయి. వరదలు వచ్చే ప్రాంతంలో పుట్టుకొచ్చిన పట్టణాలు, అస్థిరమైన పర్వత సానువుల్లో బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, పాఠశాలలు వంటి నిరంతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వ హిస్తున్నారు. వీటికి ఎటువంటి భూగర్భ అంచనాలు గాని, నియంత్రణలు గానీ లేవు. ఉదాహరణకు 'ధరాలీ'నే తీసు కుందాం. అది కొంత ఎత్తులోనే ఉంది. కాని కొట్టుకొచ్చిన ఒండ్రు, మట్టిపై నిర్మించిన మరో గ్రామం ధ్వంస మైపోయింది. దానికి బాధ్యులెవరు? అక్కడ నిర్మాణానికి అనుమతించిన ప్రభు త్వమా? ప్రమాదం ఉంటుందని తెలిసినా ఇండ్లు నిర్మించుకున్న ప్రజలా? బతుకు దెరువుకు అంతకంటే మార్గంలేని పరిస్థితులా? నిజానికి మనందరిదీ సమిష్టి బాధ్యతే! ముందే స్క్రిప్ట్ అంతా తెలిసినా మనం నిర్లక్ష్యం చేశాం. హిమాచల్‌లోని ఛిర్‌గావ్‌నే తీసుకుందాం. 1997లో మేఘ విస్ఫోటనం 200 మందిని బలిగొంది. దానికి ఆనాడు ప్రకృతిని నిందించారందరూ! కానీ, అది మానవ తప్పిదం. నిర్లక్ష్య నిర్ణయాలు, కార్పొరేట్ల పేరాశతో అస్థిరమైన అభివృద్ధి నమూనా పర్వతాన్ని పెళుసుగా తయారుచేసింది. స్థానిక ప్రజలకు తెలిసిన విషయాలుగాక అశాస్త్రీయ ప్లానింగ్ ఫలితమిది. 28 ఏండ్ల తర్వాత అదే ఛిర్‌గావ్ నేడు మరింత చిక్కటి జనసాంద్రతతో ఉంది. నాడు తుడిచి పెట్టుకుపోయిన ప్రాంతంలోనే నేడు బస్టాండ్, ఇతర భవనాలు నిర్మించారు. అడవుల్ని రక్షించాలని, భవనాల నిర్మాణాలు నియంత్రించాలనే శాస్త్రవేత్తల హెచ్చరికలు పట్టించుకునే నాథుడే లేడు. ఎందుకంటే రాజకీయులకు పర్యావరణ పరిరక్షణకన్నా, కార్పొరేట్ల, బిల్డర్ల లాభాలే ముఖ్యం. వారి దృష్టిలో నదులు, అడవులు, రియల్ ఎస్టేట్ నిర్మాణానికి పనికొచ్చే సాధనాలు. ఉపద్రవం జరిగిన తర్వాత బుల్‌డోజర్లు, హెలికాప్టర్లు వస్తాయి. అసలు జరుగకుండా చూసే ప్లానింగ్, స్లోప్ మ్యాపింగ్, మొత్తం సమా జాన్ని సన్నద్ధం చేసుకోవడం లాంటి వాటికి నిధుల లేమి వెంటాడుతోంది. రాజకీయ సంకల్పం అసలు కనపడడంలేదు. దీనికి పరిష్కారం కనుగొనడమంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదు. మనం కోరుకునే అభివృద్ధి ఏ విధమైంది? అది ఎవరికి లబ్ధిచేకూర్చాలి? ఇవి కీలక ప్రశ్నలు. చర్చ దీన్నుండి పక్కదారి పట్టకూడదు. అసలు స్థానిక ప్రజల కేంద్రంగా ప్లానింగ్ జరగాలి. వారి సాంప్రదాయబద్ధమైన విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో సమ్మిళితం చేసి ఆచరణాత్మకమైన పరిష్కారాలు కనుగొనాలి. ఇదంతా జరగాలంటే నిర్ణయాలు కింది స్థాయి ప్రజా సమూహాలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజ బృందాలు కలిసి పనిచేసే ఏర్పాట్లుండాలి. అపుడు ప్రమాదాన్ని పసిగట్టగలుగుతారు. సుస్థిరాభివృద్ధికి ప్రణాళికలు రచించి అటు ప్రజల్ని, ఇటు పర్యావరణాన్ని కాపాడగలుగుతారు. అభివృద్ధి అనేది పైనుండి కిందికి రుద్దేదికాదు. ప్రజలతో, స్థానిక వాస్తవాలతో సంబంధం లేకుండా ఉండరాదు.కొండచరియలు విరిగి పడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుడి చర్యలు కాదని శాస్త్రవిజ్ఞానం చెప్తూనే ఉంది. వాతావరణ విధ్వంసం, రాజకీయ నిర్లక్ష్యం, కార్పొరేట్ దురాశవల్లనే ఈ పరిస్థితి దాపురించింది.

## బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు- ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి సన్మానం చేశారు.



మన గళండోన్ నియోజకవర్గం టిడిపి క్యాంప్ కార్యాలయంలో బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డికి సన్మానం చేశారు. బేడ బుడగ జంగం కుల రిజర్వేషన్ సమస్యపై అసెంబ్లీలో ప్రస్తావించి, అది కేంద్రంలో పెండింగ్‌లో ఉందని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ బేడ బుడగ జంగం సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తూర్పాటి మనోహర్, కొండ్ర రాముడు, పెద్ద సుంకన్న, సిరివాటి పుల్లయ్య, పెద్ద బాలయ్య, చిన్న బాలయ్య, అద్దాల ఎల్లప్ప, తాటికొండ ఎల్లయ్య, రచుట్టి శ్రీను,ఈ ఎన్టీఆర్, ఇప్పి చిన్నాయప్ప, మున్నా, ఇప్పి లక్ష్మయ్య , ధూపం రాముడు, తాటికొండ రామదాసు, తాటికొండ నరసప్ప, బండపల్లి మారప్ప, గుండాల పెద్దయ్య, ఈర్లపల్లి శెట్టి, పెద్దమరెప్ప, హరిశంకర్, అన్నమయ్య, చిన్నస్వామి , బుడ్డ నరసప్ప, తదితర బేడ బుడగ జంగాల నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన కోట్ల విజయభాస్కర్ రెడ్డి 24వ వర్ధంతి వేడుకలు



మన గళండోన్ మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, అపార ప్రజాభిమానాన్ని సంతరించుకున్న కోట్ల విజయభాస్కర్ రెడ్డి 24వ వర్ధంతిని పురస్కరించుకుని డోన్ పట్టణంలో నియోజకవర్గ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ల విజయభాస్కర్ రెడ్డి రాజకీయ పంథా, ప్రజల పట్ల ఆయనకున్న మమకారం, రాష్ట్ర అభివృద్ధికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను సాకారం చేసేందుకు తాను కట్టుబడి ఉన్నానని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు,కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నివాళులర్పించారు.

## ప్రైవేట్ ట్రావెల్ బస్సులకు 8,74,600 రూపాయలు జరిమానా




మన గళండోన్ అమకతాడు టోల్ ప్లాజా వద్ద జరిపిన సాధారణ తనిఖీల్లో భాగంగా ఈరోజు 26-09-2025 సాయంత్రం 7:30 కి బెంగళూరు నుండి హైదరాబాద్ వెళుతున్న హర్యాన రాష్ట్రానికి చెందిన నార్థన్ ట్రావెల్స్ బస్సు %ఎ=38రూదీ%0066 మరియు బెంగళూరు నుండి రాయపూర్ వెళ్తున్న నవీన్ ట్రావెల్స్ బస్సు %జ+07జ్%8100 లను తనిఖీ చేయగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంకి కట్టవలసిన రోడ్ టాక్స్ కట్ట నందు వలన రెండు బస్సులకు గాను 8,74,600/- ఎనిమిది లక్షల డెబ్బైనాలుగు వేల ఆరువందల రూపాయలు జరిమానా విధించడం జరిగిందని ఎంవిఐ క్రాంతి కుమార్ తెలిపారు. ఈ తనిఖీలలో నంద్యాల అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగేంద్రరావు పాల్గొన్నారు.

## సమాజ సేవ చేసే పాత్రికేయులకు అండగా ఉంటాం కోట్ల

- కొన్ని సంవత్సరాల నుండి పాత్రికేయులకు పరిష్కారం కాని ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించిన కోట్ల
- సమస్యలు ఏవైనా ఉంటే తమ దృష్టికి తేవాలన్నా కోట్ల రాఘవేంద్ర రెడ్డి
- కృతజ్ఞతలు తెలిపిన డోన్ పాత్రికేయ బృందం



మన గళండోన్ పట్టణంలోని టిడిపి ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి క్యాంపు కార్యాలయం నందు డోన్ జర్నలిస్టులు అందరూ కలిసి ఈరోజు గురువారం ఎమ్మెల్యేకోట్ల తనయుడు కోట్లరాఘవేందర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి బొకే అందజేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి 310 బి సర్వే నెంబర్ లో 38 మంది జర్నలిస్టులకు ఇంటి నివాసస్థలాలు కేటాయించారు. ఆ స్థలాలను కొంతమందికలిసి నిలిపివేయడంతో ఆ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఎమ్మెల్యే జర్నలిస్టులకే వర్తించే విధంగా సమస్యను పరిష్కరించారు. కావున ఈరోజు ఈ సమస్య పరిష్కారం కావడంతో ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాశ్ రెడ్డి అసెంబ్లీ సమావేశాలకు వెళ్లడం వలన ఎమ్మెల్యే తనయుడు కోట్ల రాఘవేందర్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ మీకు మేము ఎప్పుడు రుణపడి ఉంటామని జర్నలిస్టులంతా తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు మురళి (ఆంధ్రజ్యోతి), శేఖర్ (ఎన్ టీవీ), కళ్యాణ్ కుమార్ (ఏబీఎన్), రాజు (టీవీ9), ఆచారి (ఆంధ్ర అక్షర), వలి భాష, రామయ్య చారి, వెంకటేష్ (సూర్య) నాగరాజు (10 టీవీ) అంజి (ఈనాడు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి చెరువులను కుంటలను నీటితో నింపుతా ఎమ్మెల్యే కోట్ల జయసుర ప్రకాష్ రెడ్డి





మన గళం ప్యాపిలి మండలంలోని చంద్రపల్లి గ్రామ చెరువుకు నీరు చేరేలా చర్యలు తీసుకుంటూ, హుస్సేనాపురం చెరువు వద్ద వాల్వ్ ఏర్పాటు చేయించి, బండరాయి రహదారిని త్రవ్వించి సుమారు 300 మీటర్ల పైప్‌లైన్‌ను స్వీయనిధులతో పూర్తి చేయించిన డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి సదరు పనులను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించి, ఈ సందర్భంగా సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులతో మరియు స్థానిక కార్యకర్తలతో సమావేశమై సమీక్ష నిర్వహించారు. చంద్రపల్లి చెరువుకు త్వరితగతిన నీరు చేరేలా అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ఎమ్మెల్యే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రజల ఆవశ్యకతలకు స్పందించి స్వయంగా నిధులు సమకూర్చి పనులు పూర్తి చేయించినందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. చెరువుకు నీరు చేరడం ద్వారా స్థానిక వ్యవసాయం, పశువులకు, అలాగే తాగునీటి అవసరాలకు ఎంతో మేలు జరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు, ఇరిగేషన్ శాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# పీరియడ్స్ టైంలో తలస్నానం చేస్తే ఏమవుతుంది?



మనగళం, పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదని చాలా మంది అంటుంటారు. అందుకే చాలా మంది ఈ సమయంలో తల స్నానం మానేస్తారు. అయితే దీని వెనుక నిజంగా ఏదైనా కారణం ఉందా? పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదని చాలా మంది అంటుంటారు. అందుకే చాలా మంది ఈ సమయంలో తల స్నానం మానేస్తారు. అయితే దీని వెనుక నిజంగా ఏదైనా కారణం ఉందా? అనే విషయం ఇక్కడ తెలుసుకుందాం. నిజానికి చాలా ఇళ్లలో ఇప్పటికీ పీరియడ్స్ సమయంలో స్త్రీలను వంటగదిలోకి కూడా అనుమతించరు. ఇలాంటి దురాచారాలు మన దేశంలో వేళ్లూనుకుపోయాయి. వీటిని అంత తేలిగ్గా వదిలించుకోవడం మన సమాజంలో సాధ్యంకాదు. ఇలాంటి అపోహల్లో పీరియడ్స్ సమయంలో తల స్నానం చేయకూడదు అనేది ఒకటి. అందుకే చాలా మంది మహిళలు ఈ సమయంలో తల స్నానం చేయరు. కొందరు అసలు స్నానం కూడా చేయరు. నిజానికి పీరియడ్స్ సమయంలో పరిశుభ్రత చాలా అవసరం. పీరియడ్స్ సమయంలో ఎంత ఎక్కువ పరిశుభ్రతను పాటిస్తే అంత మంచిది. పీరియడ్స్ సమయంలో ప్రతిరోజూ స్నానం చేయడం అస్సలు మర్చిపోకూడదు. పీరియడ్స్ సమయంలో స్నానం చేస్తే శరీరం సాంత్వన పొందుతుంది. ఇది అసౌకర్యాన్ని తగ్గించడంలోనూ సహాయపడుతుంది. రోజుకు రెండుసార్లు స్నానం చేయడం ఇంకా మంచిది.

# తరచుగా మోకాళ్ల నొప్పులు వస్తున్నాయా?



మనగళం, తరచుగా మోకాళ్ల నొప్పులు వస్తుంటే, దానిని తేలికగా తీసుకోకూడదు. ఇది అలసట లేదా వృద్ధాప్యం వల్ల మాత్రమే కాదు, అనేక తీవ్రమైన అనారోగ్యాలతో కూడా ముడిపడి ఉంటుంది. మోకాళ్ల నొప్పులు యువతలో కూడా సాధారణంగా మారిపోయాయి. ముఖ్యంగా ఎక్కువసేపు నిలబడేవారు, అధికంగా నడవడం లేదా అధిక బరువు ఉన్నవారిలో ఈ సమస్య కనిపిస్తోంది. ఎముకల బలహీనత, హార్మోన్ల మార్పుల కారణంగా ఈ సమస్య మహిళల్లో ఎక్కువగా కనిపిస్తుంది. నొప్పి కొనసాగితే, అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. వెంటనే దాన్ని తనిఖీ చేసుకోవడం చాలా ముఖ్యం, ఎందుకంటే ఇది తీవ్రమవుతుంది, నడవడానికి ఇబ్బంది కలిగిస్తుంది. నిరంతర మోకాలి నొప్పి అనేక ఇతర లక్షణాలతో కూడి ఉంటుంది. వాపు, మోకాళ్లలో దృఢత్వం, మెట్లు ఎక్కడం కష్టం, నడుస్తున్నప్పుడు మోకాళ్లలో శబ్దం, నొప్పి కారణంగా నిద్రకు ఆటంకాలు ఏర్పడటం ఇవన్నీ తీవ్రమైన సమస్యను సూచిస్తాయి. కొంతమందికి మోకాళ్లలో మంట, వెచ్చదనం లేదా ఎరుపు కూడా ఉంటుంది, ఇది మంట లేదా ఇన్ఫెక్షన్ సంకేతం కావచ్చు. అందువల్ల, మోకాలి నొప్పిని విస్మరించకూడదు. ఎయిమ్స్‌లోని ఆర్థోపెడిక్ విభాగంలో ప్రొఫెసర్ అయిన డాక్టర్ భావుక్ గార్గ్ ప్రకారం.. పదే పదే వచ్చే మోకాలి నొప్పి అనేక వ్యాధులతో ముడిపడి ఉంటుందని వివరించారు. దీనికి అత్యంత సాధారణ కారణం ఆస్టియో ఆర్థరైటిస్, దీనిలో ఎముకల మధ్య మృదులాస్థి క్షీణించడం ప్రారంభమవుతుంది, నొప్పి పెరుగుతుంది. ఈ పరిస్థితి వయస్సుతో పాటు ఎక్కువగా కనిపిస్తుంది, కానీ నేటి కాలంలో, జీవనశైలి, ఊబకాయం కారణంగా, ఇది యువతలో కూడా కనిపిస్తుంది. అదనంగా రుమటాయిడ్ ఆర్థరైటిస్ అనేది స్వయం ప్రతిరక్షక వ్యాధి, దీనిలో శరీర రోగనిరోధక వ్యవస్థ ఎముకలు, కీళ్లపై దాడి చేస్తుంది, దీని వలన మంట, నొప్పి పెరుగుతుంది. కొన్ని సందర్భాల్లో గౌట్ కూడా ఈ పరిస్థితికి కారణమవుతుంది, ఇక్కడ యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల కీళ్లలో స్ఫటికాలు ఏర్పడతాయి, దీనివల్ల తీవ్రమైన నొప్పి వస్తుంది. ఎముకలలో కాల్షియం లోపం, గాయం లేదా అధిక బరువు వల్ల కూడా తరచుగా మోకాలి నొప్పి వస్తుంది. చికిత్స చేయకపోతే, ఈ సమస్య మరింత తీవ్రమవుతుంది.

# ఆరోగ్యం సంజీవని ఈ పండు..!



మనగళం, తియ్యగా, రసభరితంగా ఉండే పైనాపిల్ కేవలం రుచికి మాత్రమే కాకుండా ఆరోగ్యం, అందానికి కూడా ఒక వరం లాంటిది. వేసవి అయినా, చలికాలం అయినా ఈ పండు శరీరానికి శక్తిని, పోషణను అందిస్తుంది. అంతేకాకుండా ఇది చర్మం, జుట్టుకు కూడా ఎంతో మేలు చేస్తుంది. జుట్టు పెరుగుదలకు సహాయం: అనాస పండులో ఉండే విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు జుట్టు కుదుళ్లకు పోషణనిస్తాయి. దీనివల్ల జుట్టు పెరుగుదల వేగవంతమై, వెంట్రుకలు ఒత్తుగా, పొడవుగా పెరుగుతాయి. చర్మం కాంతివంతం: పైనాపిల్‌లో ఉండే బ్రోమెలైన్, విటమిన్ సి చర్మంపై ఉండే మృతకణాలను తొలగించి, చర్మాన్ని కాంతివంతంగా మార్చుతాయి. క్రమం తప్పకుండా తీసుకుంటే చర్మం పరిశుభ్రంగా, మెరిసేలా కనిపిస్తుంది. జీర్ణక్రియకు సహాయం: అనాస పండులో ఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపులో గ్యాస్, అజీర్ణం, మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేయడంలో ఇది చాలా ప్రభావవంతంగా పనిచేస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది: విటమిన్ సి పుష్కలంగా ఉండే ఈ పండు శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది. జలుబు, దగ్గు వంటి సీజనల్ వ్యాధుల నుండి రక్షణ పొందడానికి అనాస పండు ఎంతో ఉపయోగపడుతుంది. ఎముకల బలం: అనాస పండులో ఉండే మాంగనీస్ ఎముకల బలం, కీళ్ల ఆరోగ్యానికి అవసరం. క్రమం తప్పకుండా తీసుకుంటే ఎముకలు బలహీనపడవు.బరువు తగ్గడంలో సహాయం: ఈ పండు తక్కువ కేలరీలు, ఎక్కువ ఫైబర్ కలిగి ఉంటుంది. దీనిని తినడం వల్ల ఎక్కువ సమయం కడుపు నిండుగా ఉన్నట్లు అనిపిస్తుంది. అనవసరంగా తినడం తగ్గుతుంది. గుండె ఆరోగ్యానికి: అనాస పండులో ఉండే యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్ గుండె జబ్బుల నుండి రక్షణ కల్పిస్తాయి. ఇది రక్తపోటును నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

# ఆరోగ్యంగా ఉండాలంటే..!




మనగళం, మనమందరం శరీరం ఆరోగ్యంగా ఉండాలని, మనసు ఎప్పుడూ శక్తితో నిండి ఉండాలని కోరుకుంటాం. అయితే కొన్నిసార్లు ఉదయం మనం చేసే తప్పుడు అలవాట్ల వల్ల మన ఆరోగ్యాన్ని మనమే పాడు చేసుకుంటాము. అందుకే ఆరోగ్య నిపుణుల ప్రకారం.. ఫిట్‌నెస్ అనేది కేవలం జిమ్‌కు వెళ్లడం లేదా కఠినమైన వ్యాయామాలు చేయడం వరకే పరిమితం కాదు. కానీ మన ఆరోగ్యానికి ఉదయం అలవాట్లు అత్యంత ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. మీరు ఉదయాన్ని సరైన విధంగా ప్రారంభిస్తే రోజంతా శక్తి, ఉత్సాహం నిలిచి ఉంటాయి. ఉదయం త్వరగా నిద్ర లేవడం చాలా ప్రయోజనకరం. ఉదయం 5 నుండి 6 గంటల మధ్య లేవడం ఉత్తమ సమయం. ఈ సమయం శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపడానికి, జీవక్రియను చురుకుగా ఉంచడానికి అత్యంత అనుకూలమైనది. ఆలస్యంగా లేవడం లేదా నిరంతరం బద్ధకించడం ఫిట్‌నెస్‌కు పెద్ద అడ్డంకిగా మారుతుంది. ఉదయం లేవగానే ఒక గ్లాసు గోరువెచ్చని నీరు త్రాగడం చాలా అవసరం. ఇది మీ శరీరం నుండి విషపదార్థాలను బయటకు పంపుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. చాలా మంది దీనిని నిర్లక్ష్యం చేస్తారు. దీనివల్ల శరీరంలో నిస్సత్తువ, బరువు పెరగడం వంటి సమస్యలు వస్తాయి. ఉదయం సమయం తేలికపాటి వ్యాయామం లేదా స్ట్రెచింగ్ కోసం అత్యంత అనుకూలమైనది. ఇది కండరాలను బలోపేతం చేయడానికి, రక్త ప్రసరణను మెరుగుపరచడానికి, శరీరంలో చురుకుదనాన్ని కొనసాగించడానికి సహాయపడుతుంది. యోగా, నడక లేదా స్ట్రెచింగ్ మీ శరీరాన్ని రోజంతా చురుకుగా ఉంచగలవు. చాలా మంది ఉదయం జిమ్‌కి వెళ్లి భారీ వర్కవుట్‌లు చేస్తారు. కానీ స్ట్రెచింగ్ లేకుండా చేయడం కండరాలకు హానికరం కావచ్చు. ఉదయం అల్పాహారం రోజువారీ శక్తికి ఆధారం. చాలా మంది అల్పాహారాన్ని తేలికగా లేదా అసమతుల్యంగా తీసుకుంటారు. ఇది ఫిట్‌నెస్‌కు సరైనది కాదు. అల్పాహారంలో ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు ఉండటం అవసరం. ఓట్స్ (దలియా), గుడ్డు, వేరుశనగ లేదా తాజా పండ్లు శరీరానికి అవసరమైన పోషణను అందిస్తాయి. రోజంతా శక్తిని నిలిపి ఉంచుతాయి. ఫిట్‌నెస్ అనేది కేవలం శరీరానికే పరిమితం కాదు. మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ఉదయం ధ్యానం (మెడిటేషన్) చేయడం మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. రోజంతా ఏకాగ్రతను కొనసాగించడానికి సహాయపడుతుంది. చాలా మంది దీనిని పట్టించుకోరు. దీనివల్ల శరీరం ఫిట్‌గా ఉన్నప్పటికీ మనసు అలసిపోయినట్లు అనిపిస్తుంది.

# రూ. 4.70 లక్షలకే మారుతీ కొత్త కారు.. ఏకంగా రూ. 94 వేలు తగ్గింపు




మనగళం, మీరు దసరా, దీపావళి పండగ సీజన్‌లో తక్కువ ధరల్లో కొత్త కారు కొనుగోలు చేయాలని చూస్తున్నారా..? అయితే మీకు బంపరాఫర్. ఇప్పటికే కేంద్రం.. జీఎస్టీ సంస్కరణల్ని ప్రకటించింది. 12, 28 శాతం పన్ను శ్లాబుల్ని తొలగించగా.. అవి తక్కువ పన్ను శ్లాబులు అంటే 18, 5 శాతానికి చేరాయి. దీంతో.. ఆయా పన్ను శ్లాబుల్లోకి వచ్చే వస్తువులు, ఉత్పత్తుల ధరల్ని తగ్గిస్తూ వస్తున్నాయి దిగ్గజ కంపెనీలు. ఇక ముఖ్యంగా చిన్న కార్లపై జీఎస్టీ 28 నుంచి 18 శాతానికి చేరింది. సెస్ కూడా తొలగించింది. దీంతో వీటి రేట్లు భారీగా తగ్గుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద కార్ల తయారీ సంస్థ.. మారుతీ సుజుకీ తన ఒక్కో మోడల్‌పై ఒక్కో సమయంలో రేట్ల కోతను ప్రకటిస్తూ వస్తోంది. ఇప్పుడు హ్యాచ్‌బ్యాక్ సెగ్మెంట్ సెలెరియో మోడల్ కార్ల ధరలపై తగ్గింపుల్ని ప్రకటించింది. ఇక్కడ కేవలం జీఎస్టీ రేట్ల కోత మాత్రమే కాకుండా.. పండగ సీజన్ నేపథ్యంలో అదనపు ఆఫర్లను ప్రకటించింది. దీంతో రేట్లు భారీగా దిగొచ్చాయి. మీరు ఎంట్రీ లెవెల్ కార్లను కొనుగోలు చేయాలని చూస్తే.. సెలెరియో బెస్ట్ ఆప్షన్లలో ఒకటి. దీని కంటే తక్కువ ధరల్లో ఆల్టో కే10 కూడా ఉన్నప్పటికీ.. సెలెరియో మోడల్స్ ఎక్కువగా విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. సెలెరియో ఎల్ఎక్స్ఐ వేరియంట్‌పై రూ. 94 వేలు తగ్గించింది మారుతీ సుజుకీ. దీంతో జీఎస్టీ రేట్ల కోతకు ముందు ధర రూ. 5.64 లక్షలుగా ఉండగా.. ఇప్పుడు రూ. 4.70 లక్షలకు చేరింది. వీఎక్స్ఐ వేరియంట్ ధర రూ. 84 వేలు తగ్గగా.. ఇప్పుడు దీని ఎక్స్ షోరూం ధర రూ. 5.16 లక్షలకు చేరింది. జేఎక్స్ఐ వేరియంట్ ధర రూ. 68 వేలు తగ్గగా.. ఇప్పుడు రూ. 5.71 లక్షలకు చేరింది.వీఎక్స్ఐ ఏఎంటీ ధర రూ. 89 వేలు తగ్గి.. రూ. 5.61 లక్షలుగా ఉంది. వీఎక్స్ఐ సీఎన్‌జీ ధర రూ. 92 వేలు తగ్గి రూ. 5.98 లక్షలుగా ఉంది. జేఎక్స్ఐ ఏఎంటీ ధర రూ. 73 వేలు తగ్గింది. జేఎక్స్ఐ ప్లస్ ధర రూ. 59 వేలు తగ్గింది. జేఎక్స్ఐ ప్లస్ ఏఎంటీ ధర రూ. 66 వేలు తగ్గింది. వీటి ధరలు రూ. 6 లక్షలకుపైగా ఉంది.మారుతీ సుజుకీ ఇటీవల తన సెలెరియో మోడళ్లను అప్డేట్ చేస్తుంది. కొత్త డిజైన్‌లో తీసుకురావడమే కాకుండా.. ఫీచర్లను కూడా అప్డేట్ చేసింది. ఇందులో చాలా కలర్స్ ఉన్నాయి. స్పీడీ బ్లూ, గ్లిస్టెనింగ్ గ్రే, ఆర్కిటిక్ వైట్, సిల్కీ సిల్వర్, సాలిడ్ ఫైర్ రెడ్, కెఫైన్ బ్రౌన్, పియరీ బ్లూయిష్ బ్లాక్ వంటివి ఉన్నాయి.

# ప్రధాన నగరాల్లో 74 శాతం డిజిటల్ చెల్లింపులే




మనగళం, దేశీయంగా రిటైల్ రంగంలో వినియోగదారులు ఖర్చు చేసే ప్రతి రూ. 100లో రూ. 74 డిజిటల్‌గానే చెల్లింపులు జరుగుతున్నాయని నియోగ్రోత్ సర్వే తెలిపింది. నియోగ్రోత్ 'హౌ ఇండియా పేస్' పేరుతో చేసిన సర్వేలో.. దేశ రిటైల్ రంగంలో చెల్లింపులు అత్యంత వేగంగా మారుతున్నాయని తేలింది. దేశవ్యాప్తంగా ఉన్న ప్రధాన నగరాల్లో జరిగే రిటైల్ ఖర్చులో 74 శాతం ఇప్పుడు డిజిటల్‌గానే జరుగుతోంది. రెండేళ్ల క్రితం ఇది 45 శాతంగా ఉంది. డిజిటల్ రిటైల్ లావాదేవీల్లో ఎక్కువగా యూపీఐ చెల్లింపులు, క్రెడిట్ కార్డులు, డెబిట్ కార్డుల ద్వారా జరుగుతున్నాయి. ఈ చెల్లింపులు రోజువారీ ఖర్చులో అత్యంత కీలకంగా మారాయి. కిరాణా స్టోర్లు మొదలుకొని కియోస్కల వరకు దేశ రిటైలర్లు డిజిటల్ లావాదేవీల విధానాలలో నగదును స్వీకరిస్తున్నారు. ఈ ధోరణి డిజిటల్ మార్గాలను సృష్టించడం ద్వారా ఆర్థికవ్యవస్థలో వేగవంతమైన మార్పులకు కారణమవుతోందని నియోగ్రోత్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ అరుణ్ నాయర్ శుక్రవారం ఓ ప్రకటనలో అన్నారు. దేశ డిజిటల్ చెల్లింపుల అలవాట్లు ఇప్పుడు రోజువారీ జీవితంలో లోతుగా చొచ్చుకుపోయాయని నివేదిక అభిప్రాయపడింది. ఫ్యాష్(83 శాతం) నుంచి కిరాణా సరుకుల సరఫరా (68 శాతం) వరకు డిజిటల్ లావాదేవీలు ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ప్రధాన నగరాల్లో హైదరాబాద్ (82 శాతం), బెంగళూరు (79 శాతం), పూణే (79 శాతం) డిజిటల్ చెల్లింపుల్లో ముందంజలో ఉండగా, విశాఖపట్నం (76 శాతం), నాగ్‌పూర్ (71 శాతం), చండీగఢ్ (68 శాతం) మెట్రోలను దాటి అగ్రస్థానంలో ఉన్నాయి. మరోవైపు, అహ్మదాబాద్ (60 శాతం), కోల్‌కతా (55 శాతం), జంషెడ్‌పూర్ (54 శాతం), మధురై (52 శాతం), రాజ్‌కోట్ (48 శాతం) వంటి నగరాలు ఇప్పటికీ నగదుపై ఎక్కువగా ఆధారపడుతున్నాయి.

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎంపీ బస్తిపాటి నాగరాజు



మనగళం, కర్నూలు సిటీ : స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా చౌక దుకాణల్లో సరుకులను సులభతరంగా తీసుకోవచ్చని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు అన్నారు. కర్నూలు రూరల్ మండలం పంచలింగాల గ్రామంలోని గ్రామ సచివాలయంలో రేషన్ కార్డుదారులకు ఆయన స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ రేషన్ పంపిణీలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం అందులో భాగంగా స్మార్ట్ కార్డులను అందజేస్తుందన్నారు. ఇప్పటి వరకు వేలి ముద్రలు పడక రేషన్ సరుకులు తీసుకోవడానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడే వారని, ఇప్పుడు వేలి ముద్రలు పడకపోయిన స్మార్ట్ కార్డును స్కాన్ చేసి సరుకులు తీసుకోవచన్నారు. ఏటీఎం కార్డు తరహాలో ఉండే ఈ స్మార్ట్ కార్డులో కార్డు దారుడి ఫోటోతో పాటు కుటుంబ సభ్యులు, ప్రభుత్వ గుర్తింపు ముద్ర మాత్రమే ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ సీనియర్ నాయకుడు కృష్ణ యాదవ్, సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌లో ముంబై తరపున తనకు అవకాశం ఇవ్వాలన్న గవాస్కర్



మనగళం, భారత క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ సునీల్ గవాస్కర్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ ఆడాలనే తన సరదా కోరికను బయటపెట్టారు. ముంబై ఇండియన్స్ జట్టులో తనకు అవకాశం ఇవ్వాలంటూ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను ఆయన కోరారు. ఆసియా కప్ 2025 సందర్భంగా కామెంటరీ బాక్స్‌లో జరిగిన ఈ సరదా సంభాషణకు సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.ప్రస్తుతం యూఏఈలో జరుగుతున్న ఆసియా కప్‌కు సునీల్ గవాస్కర్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్నారు. బంగ్లాదేశ్‌తో జరిగిన సూపర్-4 మ్యాచ్ ముగిసిన అనంతరం ఆయన హార్దిక్ పాండ్యాతో మాట్లాడారు. ఈ సంభాషణ గురించి బ్రాడ్‌కాస్టర్ హెూస్ట్ గౌరవ్ కపూర్ ప్రశ్నించగా, గవాస్కర్ తనదైన శైలిలో చమత్కరించారు. "హార్దిక్ నాతో మాట్లాడుతూ మీరు చాలా ఫిట్‌గా కనిపిస్తున్నారని అన్నాడు. దానికి నేను, 'అలా అయితే, నన్ను ఐపీఎల్‌లో ముంబై ఇండియన్స్ జట్టులోకి తీసుకో' అని అడిగాను. అందుకు హార్దిక్ కూడా సరేనన్నాడు" అని సన్నీ నవ్వుతూ చెప్పారు. ఈ సంభాషణ జరుగుతున్నప్పుడు అక్కడే ఉన్న మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ కూడా కలుగజేసుకోవడంతో కామెంటరీ బాక్స్‌లో నవ్వులు విరిశాయి.సునీల్ గవాస్కర్ భారత క్రికెట్ చరిత్రలో తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు. 1983లో కపిల్ దేవ్ సారథ్యంలో తొలిసారి వన్డే ప్రపంచకప్‌ను గెలిచిన భారత జట్టులో ఆయన కీలక సభ్యుడు. టెస్ట్ క్రికెట్‌లో 10 వేల పరుగుల మైలురాయిని అందుకున్న మొట్టమొదటి భారత బ్యాటర్‌గా గవాస్కర్ రికార్డు సృష్టించారు. తన కెరీర్‌లో 125 టెస్టులు ఆడి 34 సెంచరీలతో 10,122 పరుగులు చేశారు. క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్న తర్వాత కామెంటేటర్‌గా మారి, తన విశ్లేషణలతో, హాస్య చతురతతో అభిమానులను ఆకట్టుకుంటున్నారు.ఇక ఆసియా కప్‌లో టీమిండియా అద్భుతంగా రాణిస్తూ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఆదివారం జరగనున్న తుదిపోరులో చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది.

# బికిని ఫొటోలపై సాయి పల్లవి క్లారిటీ

మనగళం, పద్ధతైన పాత్రలు, అద్భుతమైన డ్యాన్సులు, క్లాసీ లుక్ వీటి గురించి మాట్లాడుకోగానే మొదట గుర్తుకు వచ్చేది హీరోయిన్ సాయి పల్లవి. సాంప్రదాయ లుక్‌లో కనిపిస్తూ కోట్లాది మంది ఫ్యాన్స్‌ను తన సొంతం చేసుకున్న ఈ బ్యూటీకి సంబంధించి లేటెస్ట్‌గా బికిని ఫొటోలు వైరల్ అయ్యాయి. తన సోదరితో విదేశాలకు వెకేషన్‌కు వెళ్ళిన ఈ మలయాళ ముద్దుగుమ్మ.. బికినీ ధరించినట్లు కొన్ని ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ హాట్ టాపిక్‌గా మారాయి. ఇక ఈ ఫోటో చూసిన ఆమె అభిమానులు.. తలలు పట్టుకుంటున్నారు. ఇవి నిజమైన ఫొటోలు కాకపోవచ్చు, ఎఐ ద్వారా క్రియేట్ చేసినవి కావచ్చు అంటూ భిన్న అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. తాజాగా వీటిపై ఇన్‌డైరెక్ట్‌గా క్లారిటీ ఇస్తూ సాయి పల్లవి ఓ పోస్ట్ పెట్టింది. ట్రిప్‌కు సంబంధించిన పూర్తి వీడియోను షేర్ చేస్తూ.. 'పైన కనిపిస్తున్నవన్నీ నిజంగా తీసిన ఫొటోలు.. ఏఐ ఫొటోలు కాదు' అనే క్యాప్షన్ ఇచ్చింది. దీంతో.. ఆమె షేర్ చేసిన వీడియోలో బికిని ఫొటోలు లేకపోవడంతో.. బికిని ఫొటోలు ఏఐవి.. ఇప్పుడు తను షేర్ చేసినవి నిజమైనవి అంటూ క్లారిటీ ఇచ్చింది. దీంతో ఆమె బికిని ధరించలేదు అని క్లారిటీ రావడంతో ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తూ కామెంట్స్ చేస్తున్నారు.





# ప్రేమ మాయాజాలాన్ని అనుభూతి చెందండి:

మనగళం, బాలీవుడ్ యంగ్ బ్యూటీ సోనమ్ బజ్వా బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో తీరక లేకుండా గడుపుతోంది. ప్రస్తుతం ఈ అమ్మడు నటిస్తున్న సినిమాల్లో 'నిక్కాజలిదార్-4' ఒకటి. ఈ సినిమా 'నిక్కాజలిదార్-3'కు సీక్వెల్‌గా రాబోతుంది. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రానికి సిమెర్జిత్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. రెజ్లింగ్ పై ఆసక్తి లేని ఓ పంజాబీ వ్యక్తి, ఉత్సాహభరితమైన హర్యాన్వీ స్త్రీని కలిస్తాడు. పరిచయం కాస్త ప్రేమగా మారిన తర్వాత తన ప్రపంచం మారిపోయినట్లుగా గ్రహిస్తాడు. వారు ప్రేమలో పడిన తర్వాత ఏం జరిగింది ఎలాంటి.. ప్రమాదాలు ఎదుర్కొన్నారనేది ఈ మూవీ కథ. దీనిని గుర్బీర్ సింగ్ సిద్ధూ, మన్మోర్డ్ సిద్ధూ, అమ్రీత్ షేర్ సింగ్, రాంనీత్ షేర్ సింగ్ నిర్మిస్తున్నారు. ఇందులో సోనమ్ అమ్మీ విర్క్, నిర్మల రిషి, నిషా బానో, సోనియా కౌర్ ప్రధాన పాత్రలో కనిపించబోతున్నారు. షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమా అక్టోబర్ 2న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. దీంతో ప్రమోషన్స్ స్టార్ట్ చేసిన సోనమ్ వరుస అప్డేట్స్‌తో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఈక్రమంలో.. తాజాగా, సోనమ్ బజ్వా 'నిక్కాజలిదార్-4'చిత్రానికి సంబంధించిన ఓ ప్రేమ పాట రాబోతున్నట్లు ప్రకటించింది. "సెప్టెంబర్ 28న విడుదలవుతున్న మా సినిమా పాటతో ప్రేమ మాయాజాలాన్ని అనుభూతి చెందండి. మీ హృదయాన్ని వెచ్చదనంతో నింపే మనోహరమైన ఈ సాంగ్‌ను మీ ప్లే లిస్ట్‌లో చేర్చుకోండి" అనే క్యాప్షన్ జత చేసింది.

# అమీషా పటేల్ సంచలన స్టేట్‌మెంట్!



మనగళం, ఒకప్పటి స్టార్ హీరోయిన్ అమీషా పటేల్50 ఏళ్లు వచ్చినప్పటికీ బ్యాచ్‌లర్ లైఫ్ లీడ్ చేస్తోంది. పెళ్లి చేసుకోకుండా వరుస చిత్రాల్లో నటిస్తూ ప్రేక్షకులను అలరిస్తోంది.ఎంత బిజీగా ఉన్నప్పటికీ పలు ఇంటర్వ్యూలో పాల్గొంటూ వార్తల్లో నిలుస్తోంది. ఈక్రమంలో.. గత కొద్ది కాలంగా ఈ అమ్మడు పెళ్లి చేసుకోబోతుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమీషా పటేల్ ఓ హీరోపై షాకింగ్ కామెంట్స్ చేసింది. "హాలీవుడ్ సూపర్ స్టార్ టామ్ క్రూజ్ అంటే నాకు పిచ్చి. ఎవరైనా అతనితో పాడ్‌కాస్ట్ చేయగలిగితే.. దయచేసి నన్ను కూడా పిలవండి. నా చిన్నప్పటి నుంచి నాకు టామ్ క్రూజ్ అంటే చాలా ఇష్టం. నా ఫైల్స్‌లో కూడా అతని ఫొటో ఉండేది. నా గదిలో ఉన్న ఏకైక పోస్టర్ అతనిదే. టామ్ క్రూజ్ ఎప్పటికీ నా ఫస్ట్ క్రష్. నేను అతని కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉన్నాను. ఏకంగా అతనితో ఒక రాత్రి గడపడానికి కూడా వెనకాడను. ఒకవేళ నాకు అవకాశం వస్తే పెళ్లి కూడా చేసుకుంటాను. అతనికి అంత పెద్ద అభిమానిని నేను ఎందుకో కారణం తెలియదు. కానీ ఆయన అంటే పడిచచ్చిపోతాను" అని అందరికీ షాకిచ్చింది. ప్రజెంట్ ఇందుకు సంబంధించిన కామెంట్స్ సోషల్ మీడియాలో దుమారం రేపుతున్నాయి. ఈ అమ్మడు అంత ఓపెన్ కావడంతో అంతా షాక్ అవుతూ పలు రకాలుగా స్పందిస్తున్నారు.

# మరోసారి విఫలమైన సూర్యకుమార్ యాదవ్



మనగళం, టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మరోసారి నిరాశపరిచాడు. ఈ ఏడాది టీ20 క్రికెట్‌లో పెద్దగా రాణించలేకపోతున్న సూర్య.. ఆసియాకప్ ఫైనల్‌కు ముందు శ్రీలంకతో మ్యాచ్ ద్వారా టచ్‌లోకి వస్తాడని ఫ్యాన్స్ ఆశించారు. కానీ అతడు మరోసారి తక్కువ స్కోరుకే ఔట్ అయ్యాడు. ఓ పక్క అభిషేక్ శర్మ వరుసగా ఫోర్లు, సిక్సర్లతో విరుచుకుపడుతుంటే.. క్రీజులో ఉన్నంత సేపు ప్రేక్షకపాత్రకే పరిమితమయ్యాడు. తీరా జోరు పెంచాల్సిన సమయంలో పెవిలియన్ చేరిపోయాడు. శ్రీలంకతో జరుగుతున్న సూపర్-4 మ్యాచ్‌లో 13 బంతులు ఎదుర్కొన్న సూర్యకుమార్ యాదవ్.. కేవలం 12 రన్స్ మాత్రమే చేశాడు. ఆసియాకప్ 2025లో సూర్యకుమార్ యాదవ్ ఐదు మ్యాచ్‌లలో బ్యాటింగ్‌కు దిగాడు. ఇందులో 7లి (2), 47లి (37), 0 (3), 5 (11), 12 (13) స్కోర్లు నమోదు చేశాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌లో 47 పరుగులు చేసినా.. అది లోస్కోరింగ్ మ్యాచే. ఐపీఎల్‌లో అద్భుత ప్రదర్శనతో టీమిండియా టీ20 జట్టు పగ్గాలు అందుకున్న సూర్య.. 2025లో మాత్రం దారుణంగా విఫలమవుతున్నాడు. ఈ ఏడాది ఇప్పటివరకు 10 మ్యాచ్‌లలో బ్యాటింగ్‌కు దిగిన అతడు.. 99 రన్స్ మాత్రమే చేశాడు. స్ట్రైక్ రేట్ కూడా 110గానే ఉంది. ఇక శ్రీలంకతో మ్యాచ్ విషయానికి వస్తే.. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగింది భారత్. ఈ టోర్నీలో పరుగుల వరద పారిస్తున్న అభిషేక్ శర్మ మరోసారి సత్తాచాటాడు. వరుసగా మూడో హాఫ్ సెంచరీ కొట్టాడు. 31 బంతుల్లో 61 రన్స్ చేసి ఔట్ అయ్యాడు. తిలక్ వర్మ (34 బంతుల్లో 49 రన్స్ నాటౌట్), సంజూ శాంసన్ (23 బంతుల్లో 39 రన్స్) రాణించారు. దీంతో నిర్ణీత 20 ఓవర్లలో భారత్.. 5 వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది. శ్రీలంక ముందు 203 పరుగుల లక్ష్యాన్ని నిలిపింది. శ్రీలంక బౌలర్ల మహేశ్ తీక్షణ, దుష్మంత చమీర, వానిందు హసరంగ, దసున్ శనక, చరిత్ అసలంక ఒక్కో వికెట్ తీశారు.

# భారత్‌తో మ్యాచ్‌లో అతి చేసిన పాక్ ఆటగాళ్లు..



మనగళం, ఆసియాకప్ 2025లో భారత్, పాకిస్థాన్ ఫైనల్‌కు ముందు అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ ( ఐసీసీ ) కీలక నిర్ణయం తీసుకుంది. ఆసియాకప్ 2025లో లీగ్ స్టేజ్, సూపర్-4 మ్యాచ్‌లో నిబంధనలు అతిక్రమించిన భారత్, పాకిస్థాన్ ఆటగాళ్లపై చర్యలు తీసుకుంది. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ , పాకిస్థాన్ ఆటగాళ్లు సాహిబ్‌జాదా ఫర్హాన్, హారిస్ రవూఫ్‌పై చర్యలు చేపట్టింది. దీంతో ఫైనల్ మ్యాచ్‌కు ముందు ఉద్రిక్తతలు తగ్గించే ప్రయత్నం చేసింది. గత ఆదివారం భారత్‌తో జరిగిన సూపర్-4 మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు రెచ్చగట్టే ప్రయత్నం చేశారు. ఈ మ్యాచ్‌లో బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తూ.. పాకిస్థాన్ పేసర్ హరీస్ రవూఫ్ అతి చేశాడు. భారత్‌కు చెందిన 6 రఫెల్ జెట్ ఫ్లైట్స్‌ను కూల్చామని, యుద్ధంలో తమదే విజయమని పేర్కొంటూ 6-0 సంజ్ఞలు చేశాడు రవూఫ్. అంతకు ముందు విమానాన్ని కూల్చేసినట్లు కూడా సైగలు చేశాడు. దీనిపై బీసీసీఐ.. ఐసీసీకి ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో క్రికెట్ మైదానంలో అనుచితంగా ప్రవర్తించినందుకు అతడి మ్యాచ్ ఫీజులో 30% కోత విధించిన ఐసీసీ. ఇక ఇదే మ్యాచ్‌లో బ్యాటింగ్ చేస్తూ హాఫ్ సెంచరీ చేశాక పాక్ బ్యాటర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ బహిరంగంగా తుపాకీ కాల్పులు జరిపినట్లు సంజ్ఞలు చేశాడు. దీనిపై కూడా ఐసీసీ చర్యలు చేపట్టింది. ఇంకోసారి ఇలాంటి చేష్టలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అతడిని హెచ్చరించి వదిలేసింది. మరోవైపు గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో పాకిస్థాన్‌ను ఓడించిన తర్వాత టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మాట్లాడాడు. టీమిండియా.. పాకిస్థాన్‌పై సాధించిన విజయాన్ని ఫహల్గాం ఉగ్రదాడి బాధితులు, సైనికులకు అంకితమిస్తున్నట్లు భారత కెప్టెన్ ప్రకటించాడు. దీంతో మ్యాచ్‌లో రాజకీయ ప్రసంగాలు చేశాడని.. పీసీబీ.. ఐసీసీకి ఫిర్యాదు చేసింది. దీనిపై సూర్యకుమార్ యాదవ్‌ను ఐసీసీ విచారించింది. టోర్నీలో ఇకపై రాజకీయపరమైన వ్యాఖ్యలు చేయొద్దని ఐసీసీ అతడికి సూచించింది మ్యాచ్ ఫీజులో 30 శాతం కోత విధిస్తూ చర్యలు తీసుకుంది. ఆసియాకప్ 2025 ఫైనల్ భారత్, పాకిస్థాన్ మధ్య ఆదివారం జరగనుంది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310